# STUAP

## రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

STU

### The State Teachers' Union, Andhra Pradesh

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3

**CH. JOSEPH SUDHEER BABU**
President
Cell : **9849504011**

**(Recognised by the Govt.Vide Lr.No. 1890 Dt.9-6-1947)**
**(Regd No. 82 of 1963)**
***Permanent Member of A.P. Civil Services Joint Staff Council***
Email ID's : stuap.2016@gmail.com, 1947stuap@gmail.com

**GAJULA.NAGESWARA RAO**
General Secretary
Cell : **9440216943**


# 11వ పి.ఆర్.సి కమిటీకి సమర్పించిన ప్రతిపాదనలు





71 సంవత్సరాల చరిత్రగలిగి ఉపాధ్యాయుల సేవలో, ఉద్యమాలలో ముందంజలో వుంటూ, ఉద్యమ సారధిగా గల మన రాష్ట్రోపాధ్యాయ సంఘంనకు వేతన సవరణ ప్రతిపాదనలు అందించవలసినదిగా 11వ వేతన సవరణ సంఘ కమీషనర్ వారి లేఖ నెంబరు ఫైనాన్స్ 01-52021/16/2018-పి.ఆర్.సి.-1, తేది. 20-07-2018 అనుసరించి కోరియున్నందున గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉపాధ్యాయుల నుండి వచ్చిన ప్రతిపాదనలు క్రోఢీకరించి ఆచరణాత్మక ప్రతిపాదనలను పిఆర్‌సి కమీషనర్ శ్రీ అశుతోష్ మిశ్రా గారికి యస్.టి.యు.ఎ.పి. రాష్ట్ర నాయకత్వం 52 పేజీల పుస్తక రూపంలో ప్రతిపాదనలు అందజేయటమైనది. ది. 27-08-2018న కమీషనర్ కలిసిన వారిలో గౌ॥ యమ్.ఎల్.సి. శ్రీ కత్తి నరసింహారెడ్డి గారు, రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎ.పి.జె.ఎ.సి. సెక్రటరీ జనరల్ శ్రీ సి.హెచ్. జోసఫ్ సుధీర్ బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీ గాజుల నాగేశ్వరరావు, పి.ఆర్.సి. కమిటి కన్వీనర్ శ్రీ కె. కోటేశ్వరరావు, కో-కన్వీనర్లు సి.రమేష్ (కర్నూలు), యమ్.వి. రమణప్ప (చిత్తూరు), యమ్. రఘునాధరెడ్డి (కడప), వి. శ్రీధర్ (కృష్ణా), యస్. శ్రీనివాస్ పట్నాయక్ (శ్రీకాకుళం), యమ్.డి. రఫీ (గుంటూరు) ఉన్నారు.

పి.ఆర్.సి. కమీషనర్ అందించిన ప్రశ్నావళి ప్రకారం ప్రతి అంశమును చర్చించి నిర్మాణాత్మక ప్రతిపాదనలు ప్రతిపాదించడం జరిగినది. గత 10 వేతన సవరణ సంఘాలకు నివేదికలందించి 11వ వేతన సవరణ సంఘమునకు కూడా విలువైన ప్రతిపాదనలు మన సంఘం అందచేయడం ప్రతి యస్.టి.యు. కార్యకర్తకు గర్వకారణం.

అన్ని అంశాలను శాస్త్రీయంగా, బాగా హార్డు వర్క్ చేసి.... ఉదాహరణలతో వివరించి పిఆర్‌సి కమిటీకి పనిని తగ్గించారని ఎస్‌టియు నాయకత్వాన్ని పీఆర్సీ కమీషనర్ అభినందించడం ఎస్‌టియు ప్రతిపాదనల పట్ల విశ్వసనీయత తెలుస్తోంది.

## ముఖ్యాంశాలు

**కనీస వేతనం : రూ.25,000/- గరిష్ఠ వేతనం: రూ.2,28,700/- ఫిట్‌మెంట్ - 64% గాను 1-7-2018 నుండే ఆర్థిక చెల్లింపులు వుండే విధంగా అమలు చేయాలి.**

### ప్రతిపాదిత మాస్టర్ స్కేళ్ళు

| Master Pay Scale in the RPS 2015(existing scales) | Master Pay Scale in the proposed New scales RPS 2018: |
|---|---|
| 13000-390-14170-430-15460-470-16870- 510-18400-550-20050-590-21820-640- 23740-700-25840-760-28120-820-30580- 880-33220-950-36070-1030-39160-1110- 42490-1190-46060-1270-49870-1360- 53950-1460-58330-1560-63010-1660- 67990-1760-73270-1880-78910-2020- 84970-2160-91450-2330-100770-2520- 110850 (80) | **25000-750-27250-820-29710-890-32380-970-35290-1060-38470-1150-41920-1260-45700-1370-49810-1490-54280-1630-59170-1780-64510-1940-70330-2110-76660-2300-83560-2510-91090-2730-99280-2980-108220-3250-117970-3540-128590-3860-140170-4210-152800-4590-166570-5000-181570-5450-197920-5940-215740-6480-228700 (80)** |

### PROPOSED SCALES IN RPS 2018 OF EDUCATION DEPARTMENT

| Category | Existing | Grade in RPS 2015 | Revised | Grade in RPS 2015 |
|---|---|---|---|---|
| SGT & Equals | 21230-63010 (40) | XI | 44440-140170 (40) | XII |
| SA & Equal Cadres | 28940-78910 (38) | XVII | 55910-166570 (38) | XVII |
| Gr II HM/MEO/Lec in PE/,Lec DIET | 35120-87130 (35) | XX | 72440-197220 (35) | XXI |
| Junior Lecturer/Lec in IASE | 37100-91450 (35) | XXI | 72440-197220 (35) | XXI |
| Dy EO,Gr I HM,Sr Lec DIET | 40270-93780 (33) | XXII | 78960-203860 (33) | XXII |
| Principal Jr College | 42490-96110 (32) | XXIII | 83560-203860 (32) | XXIII |
| DEO / Principal DIET / DD | 46060-98440 (30) | XXIV | 88580-209800 (30) | XXIV |
| RJD/JD/Director(SCERT)/ Principal IASE | 52590-103290 (27) | XXVI | 102260-222220 (27) | XXVI |
| AD | 61450-105810 (22) | XXVIII | 128590-228700 (22) | XXVIII |
| Director | 80930-110850 (13) | XXXI | 157390-228700 (13) | XXXI |

నోట్ : 1. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని స్థాయి మరియు సీనియర్ అసిస్టెంట్ (మంత్రాంగ సిబ్బంది) స్థాయి ఎఫ్.ఆర్. ప్రకారం సమానం. కావున వారి ఇద్దరికి ఒకే పే స్కేల్సు 1982, 2010 కమీషనర్లు ప్రతిపాదించడమైనది. ఆప్.పి.యస్. 2015 నందు తగ్గించడమైనది. కావున ఆర్.పి.యస్. 2018 యందు ఒక గ్రేడు పెంచి సమానం చేసి ప్రతిపాదించడమైనది. గ్రేడ్.II HM/MEO/Lec.DIET వారు జూనియర్ లెక్చరర్స్ స్థాయికి సమానం. కావున HM/MEO/Lec.DIET వేతనస్థాయి పెంచడమైనది.

## Proposed Scales in RPS 2018 of AP Model School Teachers

| Category | Existing | Grade 2015 | Proposed | Grade 2018 |
|---|---|---|---|---|
| TGT | 28940 - 78910 | (XVII) | 55910 - 166570 | (XVII) |
| PGT | 31460 - 84970 | (XIX) | 72440 - 19792 | (XXI) |
| Principal | 40270 - 93780 | (XXII) | 83560 - 203860 | (XXIII) |

**నోట్ : 1.** పి.జి.టి. ఉపాధ్యాయులు 9 నుండి ఇంటర్‌మీడియట్ వరకు బోధిస్తారు. కాని గవర్నమెంటు కాలేజీలోని జూనియర్ లెక్చరర్స్ ఇంటర్ మాత్రమే బోధిస్తారు. పి.జి.టి.లు 3 స్థాయిలో బోర్డు పరీక్షలకు విద్యార్థులను సిద్ధంచేసే బాధ్యత కలదు. కావున వీరికి జూనియర్ లెక్చరర్స్ స్థాయి వేతన స్కేలు ప్రతిపాదించడమైనది.
**నోట్ 2 :** మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ 6వ తరగతి నుండి ఇంటర్ వరకు బాధ్యతతో కూడిన విధులు నిర్వహిస్తారు. కావున ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేతన స్కేలు వీరికి ప్రతిపాదించడమైనది.

## Proposed Scales in RPS 2018 of AP Residential School Teachers

| Category | Existing | Grade 2015 | Proposed | Grade 2018 |
|---|---|---|---|---|
| Gr I Principal (Jr.College) | 42490-96110 | XXIII | 102260-222220 | XXVI |
| Gr II Principal (School) | 40270-93780 | XXII | 96550-215740 | XXV |
| Junior Lecturer | 35120-87130 | XX | 83560-203860 | XXIII |
| Post Graduate Teacher | 31460-84970 | XIX | 78960-203860 | XXII |
| Physical Director Gr.I | 35120-87130 | XX | 83560-203860 | XXIII |
| Trained Graduate Teacher | 28940-78910 | XVII | 68390-187020 | XX |
| Physical Director Gr.II | 26600-77030 | XVI | 60950-181570 | XIX |
| PET | 21230-63010 | XI | 47070-148590 | XIV |
| Art/ Craft/ Music Teacher | 21230-63010 | XI | 47070-148590 | XIV |

**నోట్ : 1.** విద్యావ్యవస్థలో గురుకులాలు, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల పనితీరు ఒకే విధంగా వుంటుంది. కావున వారి స్థాయిలో వేతన స్కేల్సు ప్రతిపాదించడమైనది.

**నోట్ : 2.** వివిధ యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న సాంఘిక, గిరిజన, వెనుకబడిన గురుకుల పాఠశాలలను ఒకే యాజమాన్య పరిధి లోనికి తీసికొని రావలయును.

## బంచింగ్ ఇంక్రిమెంట్లు

గత వేతన సవరణల యందు నష్టపోయిన ఉపాధ్యాయులకు నష్ట నివారణ నిమిత్తం వారి సర్వీసు కాలమునకు అధనంగా బంచింగ్ ఇంక్రిమెంట్లు ప్రతిపాదించటమైనది. ఈ క్రింది అంశాలు గమనించగలరు.

**యస్.జి.టి. :** 1. సీనియర్ అసిస్టెంట్ స్థాయి వేతన స్కేల్సు అమలు చేయకపోవడం వలన ఆర్.పి.యస్. 1986 వేతన స్కేల్సు నందు 2, ఆర్.పి.యస్. 1993 నందు – 4, 1999 నందు – 4, 2005 నందు 5, 2015 వేతనాల యందు 2 ఇంక్రిమెంట్లు నష్టపోవటం జరిగినది.

3. ది.1-7-2008 నుండి అమలు చేసిన ఆర్.పి.యస్. 2010 నందు రూ. 10,900/-లుగా వేతన స్కేలు నిర్ణయించినందున 2005 ఆర్.పి.యస్. నందు గల రూ.5470, 5605, 5750, 5895 మూలవేతనం గల ఉపాధ్యాయులు రూ. 10,900/-లు నందు స్థిరీకరించడమైనది. 1 నుండి 4 ఇంక్రిమెంట్లు నష్టపోయినారు.

**స్కూలు అసిస్టెంట్లు (యస్.ఎ.) :**

1. స్కూలు అసిస్టెంట్ మరియు కార్యాలయ సూపరింటెండెంట్ పోస్టుకు ఒకే వేతన స్కేలు వుండవలెను. కాని కొన్ని పి.ఆర్.సి.లలో 1986 నందు 1 ఇంక్రిమెంటు, 1993-1, 1999-1, 2005-1 ఇంక్రిమెంట్లు నష్టపోయినారు.
2. 2005 పి.ఆర్.సి. నందు 7200, 7385, 7570, 7770, 7970, 8170 మూల వేతనం గల స్కూలు అసిస్టెంట్లు అందుకు ఆర్.పి.యస్. 2010 నందు 14860 నందు స్థిరీకరింపబడినారు. అందువలన 1 నుండి 6 ఇంక్రిమెంట్లు వరకు నష్టపోవడం జరిగినది.

**ప్రధానోపాధ్యాయులు హెచ్.యమ్. :**

1. ఆర్.పి.యస్. 2005 నందు 9285, 9520, 9775 మూలవేతనం గల ప్రధానోపాధ్యాయులు ఆర్.పి.యస్. 2010 నందు 18030 నందు స్థిరీకరించడం వలన 1 నుండి 2 ఇంక్రిమెంట్లు నష్టపోయినారు.

**కావున పై కారణాలను విశ్లేషించిన అనంతరం 10 సం॥ సర్వీసు గల ఉపాధ్యాయులకు 1 ఇంక్రిమెంటు, 15 సం॥ సర్వీసును వారికి 2, 20 సం॥ సర్వీసు గల వారికి 3, అనంతరం ప్రతి 5 సం॥ సర్వీసునకు – 1 ఇంక్రిమెంటు అదనంగా మంజూరు చేయుటకు ప్రతిపాదించడమైనది.**

**ప్రత్యేక ప్రతిపాదనలు :**

1. రూ.398/-లో పనిచేసిన స్పెషల్ టీచర్లు మరియు ఒకేషనల్ ఉపాధ్యాయులకు వారి సర్వీసు కాలానికి **నోషనల్ ఇంక్రిమెంట్లు** మంజూరు చేయాలి.
2. ఆక్ట్ 1/2005, ఆక్ట్ 37/2005 లను ప్రాస్పెక్టివ్‌గా అమలు చేయాలి.

**స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు :** గతములో వలె గరిష్ట వేతన స్కేలు పొందిన అనంతరం వీరికి 5 స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు ఇవ్వవలెను.

**ఔట్ సోర్సింగ్ స్టాఫ్ :**_అందరిని క్రమబద్దీకరించాలి. వీరికి వేతన స్కేల్సు, అలవెన్సులు మంజూరు చేయాలి.

**ఆటోమాటిక్ అడ్వాన్సుమెంటు పథకము : ప్రస్తుతమున్న 6/12/18/24 స్కేల్సును 5/10/15/20/25 స్కేల్సుగా మార్చవలెను.**

1. 5 years service -> : Special Grade Post
2. 10 years service -> : SPP I A / SAPP I A
3. 15 years service -> : SPP I B / SAPP I B
4. 20 years service -> : SPP II A / SAPP II A
5. 25 years service -> : SPP II B / SAPP II B

**సూచనలు :**

1. 24 సం॥ స్కేలు పొంది పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు కూడ F.R.22(బి) అమలుచేయాలి.
2. 8/16/24 నుండి 6/12/18/24 సం॥లు మార్పుటలో పదోన్నతిలో నష్టపోయిన వారికి 1 వెయిటేజ్ ఇంక్రిమెంటు ఇవ్వాలి.
3. రూలు 6జి(1) ఎ.ఎ.యస్.లో అమలుచేయాలి.
4. స్టెప్పింగ్ అప్ పే స్థిరీకరణ నిబంధనలు యందు సబ్జెక్టు స్థానంలో క్యాడర్ చేర్చవలెను.

5. ప్రీపోన్‌మెంట్ ఆఫ్ ఇంక్రిమెంట్ నిబంధనలో క్యాటగిరీ తీసివేసి క్యాడర్‌ను చేర్చవలెను.

6. యస్.పి.పి. 1బి/యస్.ఎ.పి.పి.1బి మరియు యస్.పి.పి.2 బి/యస్.ఎ.పి.పి.2 బిల యందు ప్రత్యేక స్కేలు మంజూరు వలన స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు నివారించవచ్చును.

7. 45 సం॥ వయస్సు నాటికి అనుభవము గడించి వారి విధులలో సంపూర్ణ పరిజ్ఞానం కలిగి వుంటారు. ఆ వయస్సులో డిపార్టుమెంటు పరీక్షలు ఆన్‌లైన్‌లో వ్రాయడం కష్టంతో కూడుకున్న పని. కావున ఎ.ఎ.యస్. అమలు చేయుటకు డిపార్టుమెంటు పరీక్షల ఉత్తీర్ణత నుండి మినహాయించవలెను.

8. ఒకే డి.యస్.సి. ద్వారా ఎంపిక కాబడి వేర్వేరు యాజమాన్యాల క్రింద జడ్.పి./మున్సిపల్./గవర్నమెంట్ లలో నియమింప బడుచున్నారు. కావున స్టెప్అప్/ప్రీపోన్‌మెంట్‌లకు సేమ్ మేనేజ్‌మెంట్ పదం స్థానంలో సేమ్ డిస్ట్రిక్ట్‌కు అవకాశం ఇవ్వాలి.

9. ది. 1-7-1992 నుండి ది. 30-6-2003 మధ్యలో పదోన్నతి పొందినవారికి ఎఫ్.ఆర్.22(బి) వర్తింపచేయలేదు. వర్తింపచేయాలి.

**Special Allowances :**

| Sl. No. | Nature of Extra Duty | Existing Allowance (P.M) | Proposed Allowance P.M) | Remarks |
|---|---|---|---|---|
| 1. | Head Master of Primary School (Single Teacher) | Rs.75 /- | Rs. 300/- | This allowances should be sanctioned regardless of the existence of the post in the establishment. |
| 2. | Head Master of Primary School (More than 2 Teachers) | Rs.110/- | Rs. 400/- | |
| 3. | * LFL HM | Nil | Rs.500/- | |
| 4. | Head Master of UP School | Rs.150/- | Rs. 500/- | |
| 5. | * Non Gazetted HMs of High Schools | Nil | Rs. 600/- | |
| 6 | * Gazetted HMs | Nil | Rs.700/- | |
| 7. | LP's &SGT's who handling the higher classes | Rs.150/- | Rs. 1000/- | |
| 8 | Scout Allowance | Rs. 100/- | Rs. 500/- | |
| 9. | # Internet charges/Computer allowance | Nil | Rs. 600/- | |

1. గతములో ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.యమ్., నాన్ గజిటెడ్ హెచ్.యమ్., హెచ్.యమ్స్. ఇన్ హైస్కూల్ వారికి అలవెన్స్ లేదు. వారు కూడ అధనపు బాధ్యత నిర్వహిస్తున్నారు. కావున ఇప్పుడు హెచ్.ఎమ్ అలవెన్స్ ప్రతిపాదించడమైనది.
2. **ఇంటర్నెట్ అలవెన్సు** మారుతున్న శాస్త్ర, విజ్ఞాన విషయాలు నిరంతరం తెలుసుకొనుటకు ప్రత్యేక అలవెన్సు ప్రతిపాదించడమైనది.

**ఇంటి అద్దె భత్యం (HRA)**

హౌస్ రెంట్ అలవెన్స్ : గరిష్ఠ నియంత్రణ వుండరాదు. హెచ్.ఆర్.ఎ. పూర్తిగా చెల్లించవలెను.

| | | |
|---|---|---|
| సి.ఆర్.డి.ఎ. ప్రాంతాలు | : | 30% |
| మునిసిపల్ కార్పోరేషన్లు, జిల్లా కేంద్రాలు | : | 25% |
| నగర పంచాయితీ / మునిసిపాలిటీలు | : | 20% |
| మండల కేంద్రాలు (నగర పంచాయితీ, మునిసిపల్ మినహా) | : | 17.5% |
| గ్రామ పంచాయితీలు & ఇతర హ్యాబిటేషన్స్ | : | 15% |

నోట్ (1) హెచ్.ఆర్.ఎ. ఫెరిఫెరిని 8 కి.మీ.ల నుండి 15 కి.మీలకు పెంచవలెను.

**ఎల్.టి.సి. మరియు ఇతర అలవెన్స్‌లు :**

4 సం॥ల బ్లాక్ పీరియడ్‌కు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కుటుంబ సభ్యులకు జర్నీ కార్డ్స్ జారీ చేయవలెను. కాని పక్షంలో

1 నుండి 10 గ్రేడు ఉద్యోగులకు రూ.5,000/-లు ఒక సభ్యునకు

11 నుండి 19 గ్రేడు వరకు రూ. 7,500/-లు ఒక సభ్యునకు

20 నుండి 32 గ్రేడు వరకు రూ. 10,000/-లు ఒక సభ్యునకు ముందస్తుగా మంజూరు చేయవలెను.

**ఫిజికల్లీ హ్యాండీకాప్పెడ్ కన్వేయన్స్ అలవెన్స్ :**

మూలవేతనంలో 10%నకు గరిష్ఠ పరిమితి లేకుండా చెల్లించవలెను.

**నర్సింగ్ అలవెన్స్ టు ప్రెగ్నెంట్ ఉమెన్ :**

గర్భవతి అయిన ఉద్యోగినికి రూ.5,000/-లు p.m. నర్సింగ్ అలవెన్స్ క్రింద చెల్లించవలయును.

**ఎడ్యుకేషన్ ఫీ రీ-ఎంబర్స్‌మెంట్ :**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఒక పిల్లవానికి నెలకు రూ.2,250/-లు చొప్పున ఇద్దరు డే-స్కాలర్స్‌నకు, హాస్టలర్స్ అయిన రూ.6,750/- చొప్పున యిద్దరు పిల్లలకు చెల్లించాలి.

**రీడర్ అలవెన్స్ :**

అంధ ఉపాధ్యాయుల సహాయకునికి యస్.జి.టి.లకు రూ. 2,400/-, స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌కు రూ.3,000/- లెక్చరర్‌నకు రూ.4,000/- మంజూరు చేయవలయును.

**ఎఫ్.ఎ.సి. అలవెన్స్ (ఎఫ్.ఆర్. 49 ప్రకారం) :**

ఎఫ్.ఎ.సి. గా విధులు నిర్వర్తించినంతకాలం ఎఫ్.ఎ.సి. అలవెన్స్ మంజూరు చేయవలయును. (ప్రస్తుతం 6 నెలలు మాత్రమే చెల్లించుచున్నారు.)

**మెడికల్ ఫెసిలిటీస్ :**

నగదుతో సంబంధం లేకుండా హెల్త్ కార్డ్ ద్వారా ఇన్-పేషంట్స్ మరియు అవుట్-పేషంట్‌కు అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయవలయును. అన్ని యాజమాన్యాలలోని ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కె.జి.బి.వి.లకు సౌకర్యం వర్తింపచేయాలి.

♦ అంత్యక్రియల ఖర్చు రూ.15,000/-ల నుండి రూ.40,000/-లకు పెంచవలయును.

**పెన్షన్ : కనీస పెన్షన్ రూ.13,000/-** p.m.

**అదనపు పెన్షన్ :**

| | | |
|---|---|---|
| 65 సం॥ నుండి 70 వచ్చిన వారికి | -- | 10% |
| 70 సం॥ నుండి 75 సం॥ వచ్చిన వారికి | -- | 15% |
| 75 సం॥ నుండి 80 సం॥ వచ్చిన వారికి | -- | 25% |
| 80 సం॥ నుండి 85 సం॥ వచ్చిన వారికి | -- | 35% |
| 85 సం॥ నుండి 90 సం॥ వచ్చిన వారికి | -- | 45% |
| 90 సం॥ నుండి 95 సం॥ వచ్చిన వారికి | -- | 55% |
| 95 సం॥ నుండి 100 సం॥ వచ్చిన వారికి | -- | 65% |
| 100 సం॥ ఆ పైన | -- | 75% |

**గ్రాట్యుటీ :** గ్రాట్యూటీ ఎటువంటి పరిమితులు లేకుండా చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రాట్యూటీ సూత్రం అమలు చేయవలెను. $\frac{\text{Basic pay + DA x 15 days x service period}}{26}$

**కమ్యూటేషన్** : 15 సం॥లకు రెస్టోర్ చేయు కమ్యుటేషన్ ను 12 సం॥లకు తగ్గించవలయును.

**వాలంటరీ రిటైర్‌మెంట్ :** అర్హత గల 20 సం॥ల సర్వీసును 15 సం॥లకు తగ్గించి స్వచ్ఛంధ ఉద్యోగ విరమణకు అనుమతి యివ్వవలయును.

♦ పెన్షన్ సర్వీసు వెయిటేజ్‌ను 5 సం॥ నుండి 8 సం॥లకు పెంచవలయును.

♦ పెన్షనర్స్‌కు చెల్లించు మెడికల్ అలవెన్స్‌ను రూ.300/- నుండి రూ.1000/-లు నెలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా చెల్లించవలయును.

**ప్రత్యేక ప్రతిపాదనలు :**

1. పెన్షనర్లకు కూడా హెచ్.ఆర్.ఎ. చెల్లించవలయును.
2. డి.యస్.సి. 2003 ఎంపిక కాబడిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయవలయును. వీరికి నోటిఫికేషన్ యిచ్చిన సమయములో కాని, ఫలితాలు ప్రకటించిన సమయం, నియామక ఉత్తర్వుల యందు సి.పి.యస్. ప్రస్తావన లేదు. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వలన నియామకాలు ఆలస్యంగా జరిగినాయి. ఢిల్లీ హైకోర్టు తీర్పు డబ్ల్యు.పి.(సి) 3834/2013, తేది. 12-2-2015 ప్రకారం పాత పెన్షన్ విధానం అమలుచేసియున్నారు. కావున డి.యస్.సి. 2003 ఉపాధ్యాయులకు ఖచ్చితంగా ఒ.పి.యస్. విధానం అమలు చేయాలని యస్.టి.యు. గట్టిగా భావిస్తున్నది.
3. ఉద్యోగి 1వ తేదీ పుట్టినతేదీగా గలవారికి ఆ నెల చివరకు ఉద్యోగ విరమణ చేయునట్లు ప్రతిపాదించడమైనది.
5. ఇ-సర్వీసు రిజిష్టర్స్ విధానంను వెంటనే అమలు చేయాలి.

**సి.పి.ఎస్ :** సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించాలని ఎస్.టి.యు గట్టిగా భావిస్తున్నది. సిపిఎస్ విధానం వల్ల కలుగు నష్టాలు, పాత పెన్షన్ విధానం వల్ల లాభాలు సవివరంగా ఉదాహరణలతో పీఆర్సీ కమిటీకి ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది.

**డి.యస్.సి :** విద్యా బోధనకు ఆటంకం లేకుండా విద్యా హక్కు చట్టం మేరకు ప్రతి యేటా డిఎస్‌సి నిర్వహించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి. విద్యా సంవత్సరం మధ్యలో రిటైరయ్యే వారిని విద్యా సంవత్సరం ముగిసే వరకు కొనసాగించాలి.

**ఇతర అలవెన్స్‌లు :**

**1. సోషియల్ సెక్యూరిటీ స్కీమ్ కాంపెన్సేషన్ :** గెజిటెడ్ ఉద్యోగులకు 20 లక్షలు - నాన్ గజిటెడ్ ఉద్యోగులకు 15 లక్షలు - క్లాస్ IV ఉద్యోగులకు 10 లక్షలు చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

**2. గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీం** - ఎ-గ్రూప్ 720/-లకు 7,20,000/-, బి-గ్రూపునకు 360/- లకు 3,60,000/-, సి-గ్రూపునకు 180/- రూ॥లకు 1,80,000/-, డి-గ్రూపునకు 90/- రూ॥లకు 90,000/- ఇన్సూరెన్స్ సొమ్ము వచ్చునట్లు ప్రతి నెల జీతము నుండి రికవరీ చేయుటకు ప్రతిపాదించడమైనది. ఈ సౌకర్యం ఎయిడెడ్, మోడల్ రెసిడెన్షియల్ మునిసిపల్ ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయవలయును.

**3. ఆర్జిత శెలవులు (ఇ.ఎల్.)** : వెకేషన్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు 280 రోజులు విధులు నిర్వహించినందుకు 30 రోజులు ఆర్జిత శెలవులు మంజూరు చేయుచున్నారు. ఆ దామాషా ప్రకారం 220 రోజులు విధులు నిర్వహించుచున్న ఉపాధ్యాయులకు 23 రోజులు ఆర్జిత శెలవులను మంజూరు చేయవలయును.

4. వైద్య కారణాలపై అర్ధజీతపు శెలవును 240 రో॥ పరిమితి నుండి 300 రోజులకు పెంచవలెను.

5. ఇ.ఎల్., హెచ్.పి.ఎల్. వేరువేరుగా ఉద్యోగ విరమణ అనంతరం 300 రోజులు చొప్పున నగదుగా మార్చుకొనుటకు ప్రతిపాదించడమైనది.

**చైల్డ్ కేర్ లీవు** : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడ రెండు సం॥ శిశు సంరక్షణ శెలవు మంజూరునకు ప్రతిపాదనలు సమర్పించడమైనది.

**అంత్యక్రియల నిర్వహణ ప్రత్యేక శెలవు :** తల్లిదండ్రులు/ భార్య/భర్త మరణించినపుడు 15 రోజులు ప్రత్యేక శెలవులను అంత్యక్రియల అనంతర కార్యక్రమాలు నిర్వహించుటకు ఉద్యోగులకు మంజూరు చేయుటకు నూతన ప్రతిపాదన చేయడమైనది.

♦ అంగవైకల్యం గలిగిన ఉద్యోగులకు అంగవైకల్య పరికరాలు తెచ్చుకొనుటకు ప్రత్యేకంగా 7 రోజులు శెలవులు మంజూరు చేయవలయును. 10వ పి.ఆర్.సి. నందు ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపియున్నారు. అమలు చేయగలరు.

**గమనిక :** ఎస్.టి.యు సమర్పించిన 52 పేజీల పి.ఆర్.సి ప్రతిపాదనలు ఎస్‌టియు ఎపి జిల్లా శాఖల వద్ద మరియు www.stuap.org వెబ్ సైట్ నందు అందుబాటులో కలదు.


**.... శుభాకాంక్షలతో....**

For Advertisement